
# బృందావనము



రచన : శ్రీ వినోదరావ్ దేశపాండే

ఈ కథ వ్రాయాలని కొన్నేళ్ళ నుంచి అనుకుంటున్నాను. బృందావనము చూడాలని ఎన్నేళ్ళ నుంచో అనుకుంటున్నాను.

కొన్నేళ్ళ నుంచి వ్రాయాలనుకున్న కథ ఇప్పుడెందుకు వ్రాస్తున్నాడో అనే సంశయము వద్దంటాను.

రేడియోలో రోజు వినిపిస్తుంటుంది మధ్య—

—బృందావనమది అందరిది గోవిందుడు అందరి వాడేలే - అనే పాట.

ఈ పాట విన్నప్పుడల్లా ఏదో బాధగా ఉంటుంది.

పాట విని కాదు-

నా నుదట నున్న రాతను చూసి.

పదవ తరగతి పరీక్షలు వ్రాసి 'ఖాళీ'గా వున్న రోజులవి - సాయంత్రము నాన్నగారు పరీక్షల గూర్చి అన్ని విషయాలు మాట్లాడిన తర్వాత-

"నాన్నా బృందావనము చూడాలని ఉంది" అని అన్నాను.

నాన్న, అమ్మ కేసి చూసి ఓ నవ్వు నవ్వి బాబూ—

"ఇంటర్మీడియట్ అయిన తర్వాత నే పంపిస్తాగా" అన్నారు

ఎనిమిదవ తరగతి నుంచి పదవ తరగతి అటు తర్వాత ఇంటర్మీడియట్ వరకు పొడిగించబడినది. బృందావనము ఎపుడు చూస్తానో ఏమో!

పదవ తరగతి పాస్ అయిన తర్వాత ఇంటర్మీడియట్ లో చేరాను. రెండేళ్ళు ఎప్పుడు గడిచి పోతాదా, అనుకొనే[illegible]

అలా అనుకుంటూ వుండే వాడిని కాలము కూడ గడుస్తూ వుండేదే.

రెండేళ్ళు గడిచినవి.

మంచి మార్కులతో 'పాస్' అయినాను

మళ్ళీ నాన్నగారి దగ్గర 'బృందావనము' విషయమై అడిగాను.

నాన్నగారు "బాబూ ఈ మారు పంటలు బాగా పండలేదు నీవు ఏదో 'గ్రాడ్యుయేట్' అయిపోతే పెళ్ళి చేసుకొని సుఖంగా వెళ్ళి రావచ్చు" అని అన్నారు

పెళ్ళి మాట ఎత్తగానే కొద్ది సంతోషము కలిగినా, బృందావనము వెళ్ళటము తప్పుతున్నందుకు కాస్త బాధగానే ఉంది.

బి. యస్సీ. లో చేరాను.

'వయసుతో పాటు కోరికలు పెరిగాయి. వయసుకు మనసుకు చాల దగ్గర సంబంధముంది' కాని 'జీవితములో అనుకున్నవన్నీ జరుగవు. జరిగితే అదృష్టవంతులము, జరగక పోతే మాత్రము, దురదృష్టవంతులమని 'జనము' నవలల్లో మాదిరిగా బి. యస్సీ. లో ఎవరితోను ప్రేమ వ్యవహారాలు జరుగలేదు.

'కాలము ఎవరికోసం ఆగదు.'

బి. యస్సీ. పూర్తయింది. చాల కష్టపడి చదివాను. క్లాస్ రాలేదు. అయినా మంచి మార్కులే వచ్చాయి.

బృందావనము చూడాలనే కోరిక మాత్రము ఇప్పుడు మొలకెత్తే వ్యవస్థలో లేదు. ఏనాడో నాటుకొని ఆ కోరిక పెరిగి ఉంది పెరుగుతుంది.

బృందావనము...బృందావనము...

చూడాలి... నే చూడాలి...

జీవితానికి మలుపు వంటిది పెళ్ళి. జీవితములో మరువలేని ఘట్టము పెళ్ళి. జీవితములో శుభ ఘడియ పెళ్ళి.

నా పెళ్ళి వైభవంగానే జరిగిందని చెప్పుకోవాలి.

నాన్నగారి కోరిక నెరవేరింది.

నా కోరిక మాత్రము మిగిలిపోయింది.

అదే 'బృందావనము' చూడడము.

ఎందుకో ఈ మధ్య ఎలాగైనా వెళ్ళాలని చాల కోరికగా ఉంది.

నాన్నకు అనారోగ్యముగా ఉండటము వల్ల అమ్మ, నాన్న దగ్గరుండేది.

రాధిక కేవలం వంట పనులు చేసేది.

కొన్ని రోజుల తర్వాత—

రాధికతో నా మనసున వున్న కోరిక చెప్పాను. రాధిక నవ్వి "ఏమండీ! బృందావనము చూడాలని నాకు వుంది కాని అది ఇప్పుడు వీలుకాదు" అని అంది

"ఎందుకు"- అని అన్నాను

"ఇవాళ తేదేంటండీ" అని అడిగింది.

"తొమ్మిది" అని కోపంగా అన్నాను.

"ఇదే నెల" అని అడిగింది.

అంతే కోపంగా "ఇవన్నీ ఎందుకు?" అని అడిగాను.

"మొదలు జవాబివ్వండి" అని నవ్వుతూ అంది.

"సెప్టెంబర్" అన్నాను.

"కాదు అంకెల్లో" అంది.

"తొమ్మిది" అన్నాను.

"నాకు అన్నీ నెలలే" అని పరిగెత్తబోయింది.

కాని గది అంతా చీకటి.

తన సిగ్గుకు ఏదైన చాటు చేసుకోవాలని, ఓ మాటున నన్ను కౌగిలించుకుంది.

నాలో నరలన్నీ ఆనందంతో ఊగాయి.

మంచము బరువుతో మూల్గింది.

మా మనసులు సంతోషంతో తేలియాడాయి.

అబ్బాయి పుట్టాడని తెల్సి చాల సంతోషించాను.

కొన్ని రోజుల తర్వాత నా 'రాధ'ని పుట్టింటి నుంచి తీసుక వచ్చాను.

నీ పోలికంటే, మీ పోలికంటూ పోట్లాడుకున్నాము. మా ముచ్చటలన్నీ తీర్చుకున్నాము.

'మా బాబు' ముసి ముసిగా నవ్వుతున్నాడు.

మేము నవ్వుతూ ఒకర్నొకరు 'చాటు' చేసుకున్న వేళ 'మా బాబు' మబ్బుల్లో దాక్కున్న చక్కని, ముచ్చటైన 'చందమామ'లా అగుపించాడు.

నాన్న, అమ్మ ఎంతో సంతోషించారు.

నాకు మంచి 'టైము పాస్' అని నాన్న అన్నారు. అయితే "వాడి పేరు 'టైము పాసు' రావు అని పెట్టుకోండి" అని అమ్మ అన్నది వచ్చీరాని ఇంగ్లీషులో.

నాన్నను 'బృందావనము' సంగతి గూర్చి అడిగాను వెళ్ళమన్నారు.

వేసవి కాలంలో అక్కడికే వెళ్ళాలని 'ప్లాను' వేశాము.

కాలము ఎప్పుడు ఒకేలాగుండదు.

జనవరి నెలలో నాన్న గారు హఠాత్తుగా గుండె పోటుతో మరణించారు.

ఆ బాధ నుండి తేరుకోవడము చాల కష్టమయింది.

బ్రతుకు బాధగా అనిపించింది. కొన్నేళ్ళు గడిచి పోయాయి.

'బృందావనము' చూసే అవకాశం మాత్రము తగ్గి పోయింది.

డబ్బంతా 'బాబు' చదువులకే వినియోగిస్తున్నాను. ఇంక కొన్ని రోజుల్లో మా 'బాబు' డాక్టర్ డిగ్రీతో ఇంటికి వస్తాడని తెల్సి చాల సంతోషం కల్గింది.

ఏ తోట మాలికి సంతోషమేయదు? తను నాటి, పెంచి, పెద్ద చేసిన మొక్కలు అందరి దృష్టిని ఆకట్టుకుంటుంటే—

ఈ విషయము 'రాధిక'కు చెప్పాను.

రాధిక సంతోషంతో "ఏమండీ! బాబుకు నచ్చిన కూరలవి - తీసుకురండి" అని చెప్పింది.

చాల హడావిడిగా, ఆనందంలో రాధిక నా విషయము మర్చిపోయిందని చెప్ప వచ్చు. భోజనము చేయగా బాబు "నాన్న నేను, అనురాధ అనే అమ్మాయిని పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నాను" అని వాళ్ళ విషయాలు వివరంగా చెప్పాడు.

కట్నము గూర్చి చెప్పబోతే నాన్న అన్నారు, "బాబు, కట్నం తీసుకొని పెళ్ళి చేసుకుంటే నే ఒప్పుకోను" అంటే.

బాబు సంతోషంతో "నా ఉద్యోగము కూడ అదే నాన్నా" అని అన్నాడు.

నా మనసు ఆనందంగా వుంది...నాలో ఏవో భావాలు, ఎన్నో ప్రణయ గీతికలు...ఇంకెన్నో.

నా మనసు ఉత్సాహం 'ఈల' వేస్తూ, ఏదో పాట పాడుకుంటున్నది.

పెళ్ళి వైభవంగా జరిగింది.

బాబుకు 'స్కాలర్ షిప్' దొరికిందని తెల్సి అందరమూ ఆనందించాము.

అంతకంటే ఎక్కువ ఆనందించాల్సిన విషయము _ అణుకువ, గౌరవము, మర్యాదగల కోడలు దొరకడము

నెల రోజుల తర్వాత—

బాబు వచ్చి "నాన్న ఓ విషయము అడగాలనుకుంటున్నాను. నాకు స్కాలర్ షిప్ వచ్చిన డబ్బు, మరియు మీరు కొంత డబ్బు ఇస్తే బృందావనము వెళ్ళాలనుకుంటున్నాము నేను అనురాధ" అని అన్నాడు.

బృందావనము ఎన్ని రోజులకు జ్ఞప్తికి వచ్చింది,
ఎన్ని రోజుల నుంచి అనుకుంటున్నాను.

కొద్ది సేపు ఏమి మాట్లాడలేదు_
కాదు మాటలు రాలేదు.

నా నోటిలో నుంచి మ...o...చి...ది అనేది మాత్రము వెళ్ళింది.


బాబు_అనూను పంపించటానికి స్టేషన్ కు వెళ్ళాము,
రైలు కదిలింది.

G.E.M

జి. యి. ఎం.
స్టార్టర్లు మరియు స్విచ్చ్సలనే
అమర్చండి.

టి. పి. ఐ. సి. స్విచ్చులు -
15 నుంచి 200 ఆంప్స్ వరకు.

ఇనుము క్లాడ్ స్విచ్చులు :-
15 నుంచి 200 ఆంప్స్ వరకు-ట్రిపిల్ పోల్
15 నుంచి 30 ఆంప్స్ వరకు-డబుల్ పోల్
15 నుంచి 30 ఆంప్స్ వరకు-ఛేంజ్ ఓవర్



డి. ఒ. ఎల్. పుష్ బటన్ స్టార్టర్ :- 1 నుంచి 8 ఆంప్స్ వరకు. డిస్ట్రిబ్యూషన్ బోర్డులు మొదలైనవి.

: వివరములకు వ్రాయండి :

GANAPATHY ENGINEERING MANUFACTURERS (P) LIMITED.
GANAPATHY, Post Box No. 6 COIMBATORE-641006.
Phone : 23024 : : Tel. : "POLESTAR"



# హెడ్ గుమాస్తా

రచన :- శ్రీమతి వసంత రామానుజం.

ఉదయం 10 గంటలు కావస్తుంది. గబగబ టవున్ బస్సుదిగాడు హెడ్ గుమాస్తా శ్రీనివాసరావు. ఆఫీసు టైము 10 కావడం వలన పెద్దపెద్ద అంగలు వేసుకుంటూ రోడ్డు మీద నడుస్తున్నాడు. మరో పదినిముషాలకంతా ఆఫీసు చేరుకున్నాడు పాపం.

ఎండలు విపరీతంగా వున్నందు వలన, ఉసూరు మంటూ కుర్చీలో కూర్చొన్నాడు శ్రీనివాసరావు. మేనేజరు యితనికన్న ముందుగా వచ్చి తనరూములో కూర్చొని వున్నాడు. మరికొందరు లేటుగా వస్తూవుండేవారు. ఇంతలో ఆఫీసుబాయ్ "సార్! మేనేజరు మీకోసం పిలిచారు" అన్నాడు.

శ్రీనివాసరావు కుర్చీనుండి లేచి లోపలకు వెళ్లి మేనేజరును చూసి "నమస్కారం సార్!... అన్నాడు.

మేనేజరు తల వంచుకొని వున్న అతను తల ఎత్తి చూచి నమస్కారం చేస్తూ "ఏమండి శ్రీనివాసరావు గారు! మీరు యీ ఆఫీసుకు హెడ్ గుమాస్తా! మీరు అందరి కంటె కొంచెం ముందుగా రావడం మాని లేటుగా వస్తారా? అన్నాడు సీరియస్ గా.

శ్రీనివాసరావు కొంచెం సందేహిస్తూ "మరేం లేదండి టవున్ బస్సు లేటుగా వచ్చింది" అన్నాడు.

"ఏదో ఒకటి కుంటిసాకులు చెప్పి తప్పించుకోండి, కాని మీరు చేసేపని మాకు తెలియును. అదిసరేనండి ఈ సం॥ము స్టేట్ మెంటు చేసిపెట్టారా? 8వ తేదిలోపల ఆడిట్ రిపోర్టుకు పంపాలి" అన్నాడు మేనేజరు.

వెంటనే శ్రీనివాసరావు "ఇదిగో తెస్తానండి" అని తన సీటుదగ్గర వచ్చి, కొన్ని ఫైల్సు తీసుకొని వెళ్ళి ఒకొక్క ఫైల్సు చూపించాడు. "సార్! నాలుగు నెలల స్టేట్ మెంటు ఫైల్సు చేశాను. మిగత 8 నెలల స్టేట్ మెంట్సు చేయాలి. రెండు మూడు రోజులలో పూర్తి చేస్తాను" అన్నాడు.

మేనేజరు "నాలుగునెలల స్టేట్ మెంటు అలావుంచండి; చూస్తాను మిగత నెలల స్టేట్ మెంటు ఎలా చేస్తారో, ఏమో నాకు తెలియదు. మీయింటికి అయినా తీసుకవెళ్ళి, గడువులో పూర్తి చేసుకరండి" అన్నాడు.

శ్రీనివాసరావు సరేనని రూము నుండి బయటకు వచ్చి 'ఉసూరుమంటూ' తన కుర్చీలో కూర్చొన్నాడు. అన్ని సీట్లలోనూ, గుమాస్తాలు కుర్చీలో కూర్చొని వార్ల వార్ల పనులు చేసుకుంటూ వుండిపోయారు. కాని టైపిస్టు రాధ యింకనూ రాలేదు. మరో పదినిమిషాలకు రాధ మోహినిలాగ కాళ్ళగజ్జెలు గల్లుగల్లు మంటురానే వచ్చింది. రావడంతోటే శ్రీనివాసరావుకు 'నమస్కారం' చేస్తూ అటెండెన్సు రిజిస్టర్ లో సంతకం చేయుటానికి తీసుకున్నది.

---

బైబై, బైబై, టాటా టాటా టాటాల ధ్వని తప్పితే ఏది వినిపించదు అక్కడ.

అనురాధ మాత్రము బిగ్గరగా "అత్తయ్య మామయ్యా, ఆరోగ్యం మాత్రము జాగ్రత్త" అని ఇంకేమో చెపుతుంది.

నా మనసుకు ఏమి వినిపించుట లేదు.

కాని ఏదో అనిపిస్తుంది. అదే నే కోళ్ళకున్నా, అబ్బాయి వాళ్ళయిన వెళ్ళారనే సంతృప్తి. అబ్బాయి వచ్చిన తర్వాత కనీసము ఫోటోలయినా చూద్దామను కున్నాను.

రాణిని ఇంటికి పంపించాను.

హోటల్ కు వెళ్ళి కాఫీ త్రాగాలనిపించింది వెళ్లాను.

రికార్డు మ్రోగుతుంది "బృందావన మనది అందరిదీ."

సర్వర్ వచ్చి "ఏం కావాలి సార్" అని అడిగాడు.

అనుకోకుండానే, అప్రయత్నంగానే "బృందావనము" అని అన్నాను.